18 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

7 సెప్టెంబర్ 2024 | శనివారం | పేజీలు : 11


## మట్టి విగ్రహాలను పూజిద్దాం

### తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)॰ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించాలంటే ప్రకృతి సిద్ధంగా మట్టితో తయారైన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించుకుని పూజించాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ప్రముఖ జ్యోతిష్యులు, సంఖ్యా శాస్త్రవేత్త శ్రీ దైవజ్ఞ శర్మ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ని అధికార నివాసంలో కలిసి మట్టి గణపతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో దైవజ్ఞ శర్మ గత అయిదు సంవత్సరాలుగా స్వంతంగా

మిగతా 3లో



స్పీకర్‌కు మట్టి గణపతిని అందజేస్తున్న శ్రీ దైవజ్ఞ శర్మ

# రైతు ఉసురు తీసిన కాంగ్రెస్ రుణమాఫీ

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు





సురేందర్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలిస్తున్న హరీష్ రావు, మల్లారెడ్డిలు

మేడ్చల్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6) :తనకు రుణమాఫీ కాలేదని ఆవేదనతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపుతుంది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి (52) మేడ్చల్ పట్టణంలో కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. అర కొర రైతులకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదం వల్ల రైతు సురేందర్ రెడ్డి రుణ మాఫీ కాలేదనే మనస్తాపంతో మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఉన్న ఇనుపమెట్లకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం సురేందర్ రెడ్డి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించగా మృతుడు సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు, చామకూర మల్లారెడ్డి, సబితఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పుట్ట గోపాల్, ఎర్రోల్ల శ్రీనివాస్ లు చేరుకొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాల వల్ల బలైన రైతు కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.50 లక్షల నష్ట పరిహారం అందించాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ పురపాలక సంఘం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ లు మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులందరికి రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పలు షరతులు పెట్టి రైతుల ప్రాణాలను తీస్తుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. రైతులను నమ్మించి రేవంత్ రెడ్డి సర్కార్ రైతులను నట్టేట ముంచిందన్నారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 06): మీర్పేట్‌లో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ 23 మంది లబ్ధిదారులకు రూ23 లక్షల రూపాయల చెక్కులను రాష్ట్ర మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 23 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 23 మంది లబ్ధిదారులకు మీర్పేట్ కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. ఇక్కడి అభివృద్ధి పనులను ఓర్వలేక ప్రస్తుత ప్రభుత్వం అడ్డుకుంటున్నారనీ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ప్రతి ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తానన్నారు కానీ ఇవ్వలే అని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.... పాలు నీళ్లు ప్రజలే తీలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ఏ.కామేష్ రెడ్డి,మేయర్ దుర్గా దీపు లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు ఆర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు ఎమ్మార్వో ఇందిరాదేవి, డిప్యూటీ తాసిల్దార్ మణిపాల్ రెడ్డి, వారి సిబ్బంది, నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్, మేనేజర్ డి ఈ ఈ వెంకన్న, ఏ ఈ ఈ శ్రీనివాసులు, మేనేజర్ చంద్రప్రకాష్ రెడ్డి, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కాలె యాదయ్య



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 6)॰ అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల 37మంది లబ్ధిదారులకు రూ.18లక్షల23వేల500, మొయినాబాద్ 27మంది రూ.13లక్షల39వేలు, శంకర్‌పల్లి 56మందికి రూ.23లక్షల61వేల500, నవాబుపేట్ 22మంది రూ.8లక్షల44వేలు, షాబాద్ 34మంది రూ.12లక్షల45వేల500 మొత్తం 176మందికి రూ.76లక్షల13వేల500, ఒక కళ్యాణలక్ష్మి చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటిలను పేదలకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. సీఎం సహాయనిధి పేదలకు వరం అని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరుసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మదుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, సోసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి,అబ్దుల్ గని, మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాంచెంద్రయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

# జై మట్టి గణపయ్య

- మట్టి గణపతే మహాగణపతి
- ప్రతిమల తయారీతో ఉపాధి పొందుతున్న యువకులు
- వినాయక చవితికి ముస్తాబవుతున్న మట్టి గణనాథులు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న ప్రతిమలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)॰ శుభకార్యాల్లో ప్రథమ పూజలందుకునేది ఆదిదేవుడు వినాయకుడు. ప్రతి ఏటా గణనాథుడి నవరాత్రులను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారు. ఇందుకోసం పోటాపోటీగా వార్డులు, కాలనీలు, గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించి చిన్నారుల నుంచి పెద్దల వరకు 11 రోజుల వరకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేస్తారు.అయితే రంగులు, రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా జల కాలుష్యం ఏర్పడుతుందని, దీంతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందని భావించిన ప్రభుత్వం మట్టి వినాయకులను ప్రతిష్ఠించేలా ప్రోత్సహిస్తున్నది. దీంతో చాలామంది మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించేందుకు ఆసక్తి చూపుతున్నారు.వినాయక చవితి

మిగతా 3లో

సూర్య

శనివారం
7 సెప్టెంబర్ 2024

## మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట :ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 06) :తుర్కయంజాలు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, నియోజకవర్గంలో మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులు విడుదల చేస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పల్ వార్డులలో 6 కోట్ల 75 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య, కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు కరాడి శ్రీలత అనీల్ కుమార్, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, కంబాలపల్లి ధనరాజ్, బాలప్ప, కొండ్రు మల్లేష్, బొక్క రవీందర్ రెడ్డి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, తాళ్ళపల్లి సంగీత మోహన్ గుప్తా, నాయకులు నక్క శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6): మండల పోలీస్ వారి ఆదేశాల మేరకు గణేష్ ఉత్సవ అవగాహన సదస్సు లో సూచనలు యువకులకు తెలిపేందుకు గురువారం కేశంపేట పట్టణంలో బి ఎస్ వై ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చసిన సదస్సుకు షాద్ నగర్ సిపి రంగస్వామి హాజరై అవగాహన సదస్సులో మాట్లాడుతూ... ముఖ్యంగా యువత భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. యువత చెడు మార్గంలో ఉత్సవాలు జరపరాదని మద్యపానం తదితర మత్తుపదార్థాలను సేవించరాదని గణనాథుని పూజలు పవిత్రంగా నిర్వహించి భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలతో నిర్వహించి భక్తి మార్గంలో ప్రజలు యువకులు పూజలు నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి వినాయక మండపం నిర్వహణలో ఓ టీం ఏర్పాటు చేసుకొని ఆ టీం నిర్వాహకుడు సూచనలు మేరకు పర్యవేక్షణ చేయాలని కోరారు. చెరువుల దగ్గర లోనికి వెళ్లకుండా గణనాథుని నిమజ్జనం రోజు జాగ్రత్తగా ఉండాలని అలాగే కరెంటు స్తంభాలపైన ఇష్టానుసారంగా కరెంటు వాడరదని విద్యుత్ అధికారులను సంప్రదించాలని కోరారు. ప్రాణాలు చాలా విలువైనవి తల్లిదండ్రులు కష్టపడి చదివించి వారు మిమ్ములను నమ్ముకుని ఉన్నారని మీరు జాగ్రత్తగా ఉండాలని ఏమైనా జరిగితే తల్లిదండ్రులకు ఇబ్బందులు వస్తావని సూచనలు ఇచ్చారు. వినాయక మండపాల దగ్గర గ్రూప్ తగాదారులు రాజకీయ లకు అతీతంగా భక్తితో లోకనాథుడైన గణేష్ ఉత్సవాలను చక్కగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఏమైనా సూచనలు సలహాలు కోసం పోలీసు వారిని సంప్రదించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో గణేష్ మండపం వివరాలు నిమజ్జనం వివరాలు పోలీసు వరికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ సిపి రంగస్వామి కేశంపేట్ తహసిల్దార్ ఆజా అలీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఎంపీడీవో, ఎలక్ట్రిసిటీ ఏఈ ఈశ్వర్, పంచాయతీ రాజ్ ఏఈ నర్సింగ్ రావు, ఎంపీ ఓ కిష్టయ్య ,ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు జరిపించారు. ఈ సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు శ్రీధర్ రెడ్డి ,గుడ వీరేశం మాజీ సర్పంచ్ టి వెంకటరెడ్డి శ్రీశైలం గౌడ్, సర్పంచులు ఎంపీటీసీలు గ్రామపంచాయతీ పాలగమండలి సభ్యులు, గ్రామాలలో యూత్ అసోసియేషన్ సభ్యులు, యువజన సంఘం నాయకులు, గణనాథుని భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ





బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 06): పర్యావరణ నిమిత్తం మట్టి గణపతి విగ్రహాలు బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం సౌజన్యంతో అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా శుక్రవారం పలు ప్రాంతాలలో మట్టి గణేశులను పంపిణి చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జల్ పల్లి ఆర్య సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షులు ఆకుల చంద్రప్రకాష్ గుప్తా కార్యవర్గ సభ్యులు ఇచ్చే పలువురికి మట్టి గణపతి లను అందజేశారు. నాదర్గుల్ ఆర్యవైశ్య సంఘం కార్యాలయం వద్ద కార్యవర్గ సభ్యులచే పలు గృహాలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. అదేవిధంగా బడంగ్పేట్, మీర్పేట్ లో కార్యాలయం ముందు మున్సిపల్ కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ చేతుల మీదగా పలువురికి మట్టి గణనాథులను అందజేశారు.

మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచన ప్రేమ్ కుమార్ గుప్త ఆధ్వర్యంలో మట్టి గణనాథాలను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మజేటి మురళీధర్ గుప్తా, ఆకుల బాల జంగయ్య గుప్తా, యువజన సంఘం అధ్యక్షుడు బొంగర ఆంజనేయులు గుప్తా, దుద్దేల రమాదేవి, బడంగ్ పేట కోశాధికారి వీరమళ్ల రామ్మూర్తి గుప్త, శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా ప్రెసిడెంట్ శ్రీ రామచంద్ర మూర్తి, కోశాధికారి వెంకటేశ్వర్లు, పూరి నరేంద్ర గుప్తా తనిఖీపట్ల కిషన్ గుప్తా, నీల పుల్లయ్య గుప్తా, బాల ప్రసాద్ గుప్తా, అన్ని వర్గాల వారు అధిక సంఖ్యలో విచ్చేసి మట్టి గణనాథులను అందజేశారు.

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



షాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06) :షాబాద్ మండల కేంద్రంలో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్,రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ వినాయకచవితిని పురస్కరించుకుని మట్టిగణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మల్లికార్జున్, సుధీర్,అశోక్,గోవర్ధన్ రెడ్డి, రఘునందన్ గౌడ్,శ్రీనివాస్, రాములు,కరుణాకర్,అడ్డు, బసవరాజ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే మార్గదర్శకులు

**- హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్**



షాబాద్వ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06) :లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హెూప్ ఆధ్వర్యంలో షాబాద్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఆయనమాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల అందరికీ మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు.ప్రతి ఏటా తమ సంస్థ ఉపాధ్యాయులను సన్మానిస్తూ వస్తోందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు అందర్నీ సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవింద్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, ఉపద్యాయుల బృందం పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

**- పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు మరిపల్లి మహేశ్ యాదవ్.**

**- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06): విద్యార్థులను గొప్ప పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు మరిపల్లి మహేశ్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంభంగా ఆయన మాట్లాడతూ.. యాచారం ఉన్నత పాఠశాల కేంద్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినీలుగా ఎంపికైన యాచారం ఉన్నత పాఠశాల మ్యాథ్స్ ఉపాధ్యాయురాలు విజయకుమారి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సాధన లను పీఆర్టీయూ ఆధ్వర్యంలో సన్మానించారు.. ఉపాధ్యాయులు బావి భారత పౌరులను తయారు చేస్తారన్నారు. సమాజాన్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని చెప్పారు. ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపు వంటి సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ ప్రధాన కార్యదర్శి చాట్ల యాదగిరి, సురేష్, శివకుమార్ రెడ్డి, హరిప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి,నీరజ, గాయత్రీ, పద్మావతి, సునీత, ఆనంద్ జోసెఫ్, సీతారాం, గోపాల్, గోవర్ధన చారి,లక్ష్మణ్ మల్లేశ్, పాల్గొన్నారు

# మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కానమోని అశోక్ , కానమోని జంగయ్య**





యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06): వినాయక చవితి హిందువులకు ముఖ్యమైన పండుగ. ఈ పండుగను గ్రామాలలో, పట్టణాలలో తేడా లేకుండా అంగరంగ వైభవంగా జరుపు కుంటారు. మండల ప్రజలందరికీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, రైతులకు, అధికారులకు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కానమోని అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కానమోని జంగయ్య వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు
- పిరంపల్లి లింగంపల్లి గ్రామాలలో పర్యటించిన కలెక్టర్



మొక్కలు నాటుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్



భూమి రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)గ్రామాలలో నెలకొన్ని ఉన్న భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 6, 79 పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును తహసిల్దార్ కార్యాలయానికి అప్పగించినప్పటికీ పరిష్కారం కాకపోవడంతో శుక్రవారం కలెక్టర్ పిరంపల్లిలో పర్యటించి ముందుగా పాఠశాలలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం సంబంధిత రైతులతో మాట్లాడుతూ... రైతులంతా సామరస్యంగా ఉన్నప్పుడే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. రికార్డుల ప్రకారం ఎవరైతే పట్టాదారు ఉన్నారో వారికి భూమి వచ్చేలా కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా వివిధ కార్పొరేషన్ల ద్వారా ఎస్సీ రైతుల భూములను అభివృద్ధి చేసుకొనేందుకు నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఈనెల 12న లేదా 13న సర్వే నిర్వహించి ఆయా రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. అప్పటివరకు రైతులు అధైర్య పడకుండా ఉండాలని పేర్కొన్నారు. శిఖం భూమిని కబ్జా చేసే సహించేది లేదు గ్రామాలలో శికం కబ్జా చేస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. చౌడపూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో శీకం భూమిని కొందరు కబ్జాదారులు కబ్జా చేసుకుని చెరువుకు ఉన్న తూమును కూడా తొలగించి చెరువులో ఉండే నీటిని కాలువల ద్వారా వదులుతున్నారని లింగంపల్లి రైతులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా శుక్రవారం తనిఖీ చేసిన కలెక్టర్ శికం భూమిని కబ్జా చేసిన రైతుతో మాట్లాడి ప్రభుత్వ ఆస్తిని కబ్జా చేసి ధ్వంసం చేయడం సరైనది కాదని హెచ్చరించారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వాస్తులను ధ్వంసం చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లు మురళీధర్, ప్రభులు, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్, ఏపీఎం శోభ, ఏపీవో చంద్రశేఖర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఐటిఐ కోర్సులలో మిగులు సీట్ల భర్తీకి ధరఖాస్తులు

- ప్రిన్సిపల్ సురేంద్రబాబు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐ కోర్సులలో మిగులు సీట్ల భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకొనుటకు 5-9-2024 నుండి 20-09- 2024 ఉదయం 11 గంటల వరకు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఇదివరకు జరిగిన విడుదలలో దరఖాస్తు చేసిన వారు మళ్ళీ చేయాల్సిన అవసరం లేదన్నారు.పదవ తరగతి / ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు ఈ అవకాశం కలదు అయితే కొన్ని కోర్సులకు మాత్రమే ఎనిమిదో తరగతి ఉత్తరం అయిన విద్యార్థులు అర్హులని ఆ వివరాలన్నీ వెబ్సైట్లోని పొందుపరిచినట్లు ఆయన తెలిపారు. 1-08-2024నాటికి 14 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులకు అర్హులు అయితే ఏ వయసు వారైనా దరఖాస్తులకు అర్హులేనన్నారు. వర్జినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి http://iti.telangana.gov.in వెబ్సైట్లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఐ.టి.ఎ లలో ఖాళీగా ఉన్న సీట్లకు అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు 11- 9 -2024 నుండి 20-09- 2024 ఉదయం 11 గంటల వరకు ప్రతిరోజు ఐటిఐ ని సంప్రదించవలసిందిగా తెలిపారు. మధ్యాహ్నం నిర్దిష్టమైన వారికి కౌన్సిలింగ్ చేయబడునని అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. పైన నిర్దేశించిన పద్ధతిన ప్రతిరోజు 11-9-2024 నుండి 20-9-2024 వరకు జరుగునని, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు. మిగతా వివరాలకు 9177472488, 8555865421, 9177954208 సంప్రదించాల్సిందిగా ఆయన ఆ ప్రకటనలలో తెలిపారు.


# ఐటీఐ ప్రవేశాలకు ధరకాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్ శంకరయ్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06): మేడ్చల్ జిల్లాలలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐ.టి.ఐ. కోర్సుల యందు చేరేందుకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ .ఐ.టి.ఐ. ఆల్వాల్ ప్రిన్సిపాల్ / కన్వినర్ పి. శంకరయ్య ప్రకటనలో తెలియజేశారు. 2024 -2025 2026 విద్య సంవత్సరానికి సంబందించిన .ఐ.టి.ఐ.లో మిగిలి ఉన్న సీట్ల ప్రవేశానికి పదోవ తరగతి మరియు ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు అందరూ iti.telangana.gov.in వెబ్ సైట్ నందు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.నాలుగవ విడత దరఖాస్తులు స్వీకరించడానికి గడువు తేదీ:- 05-09-2014 నుండి 20-09-2024: 11:00 ఉదయం వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కలదు. అలాగే మిగిలి ఉన్న సీట్లకు తేదీ 11-09-2024 నుండి 20-09-2024 :11:00 ఉదయం వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని, ఈ ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్ తో హాజరైన వెంటనే జాయిన్ కూడా అవ్వచ్చని చెప్పారు. మరిన్ని వివరాల గురించి ఫోన్ నెంబర్ 9849188346 గారిని సంప్రదించగలరని పి. శంకరయ్య ఆల్వాల్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ / కన్వీనర్ గారు ఓ ప్రకటనలో తెలియజేసారు.

# జై మట్టి గణపయ్యా



**మొదటిపేజీ తరువాయి...** పండుగను పురస్కరించుకుని చాలామంది మట్టి గణపతుల వైపు మొగ్గుచూపుతున్నారు.

**మట్టి ప్రతిమలకు భలే డిమాండ్..**

రంగురంగుల గణనాథులకు తీసిపోకుండా వివిధ రూపాల్లో భక్తులను ఆకట్టుకునేలా మట్టి గణపయ్యలను చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నాం.మట్టి ప్రతిమలు పర్యావరణ పరిరక్షణకు శ్రేయస్కరమని.. మట్టి గణపతే.. మహాగణపతి అని చాలామంది ప్రజలు మట్టి వినాయకులను ఇష్టపడుతున్నారు.మట్టి వినాయకుల గిరాకీ పెరిగింది. చాలామంది వాటినే కొనుగోలు చేస్తున్నారు.

**రసాయనాల విగ్రహాలొద్దు..**

రంగులు, రసాయనాలతో తయారు చేసిన వినాయకుల ప్రతిమలతో నీరు కాలుష్యం అవుతుందని.. చెరువు మట్టి, బంక మట్టితో తయారు చేసిన మట్టి వినాయకులతో నీరు శుద్ధి కావడంతోపాటు నీటిలోని చేపలు, ఇతర ప్రాణులకు ఎలాంటి హాని ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా వివిధ యువజన సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతిఏటా ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడంతోపాటు వాటి వల్ల కలిగే లాభాలను వివరిస్తున్నాయి. పురాణాల ప్రకారం కూడా మట్టి వినాయకులను పూజించడం ఎంతో మంచిదని పురోహితులు ,పండితులు చెబుతున్నారు.

**ఉపాధి పొందుతున్న యువకులు:**

మట్టి వినాయకుల కొనుగోలు పెరుగుతున్నది. ప్రస్తుతం మట్టి వినాయకుల ప్రతిమలను తయారీచేస్తూ ఎంతోమంది యువకులు లబ్ధిపొందుతున్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని చాలా మంది గత కొన్ని ఏండ్లుగా బంకమట్టి, చెరువు మట్టి, సాధారణ నీటి రంగులతో 8 ఇంచుల నుంచి 5 ఫీట్ల వరకు మట్టి గణనాథుల విగ్రహాలను తయారీ చేస్తున్నాడు. వీటికి ప్రతిఏటా మంచి డిమాండ్ ఉంటుందని.. భక్తుల అభిరుచులకు అనుగుణంగా ప్రతిమలను రెడీ చేస్తున్నట్లు తెలిపారు.

**కొన్నేండ్లుగా తయారు చేస్తున్నాం: కుమ్మరి స్వామి**



మట్టి వినాయకుల ప్రతిమలను తయారు చేస్తూ జీవిస్తున్నం. మా కుటుంబ సభ్యుల సహకారాన్ని కూడా తీసుకుంటున్నా.మేము తయారు చేసే ప్రతిమలు నీటిలో తొందరగా కరిగిపోతాయి . నీటిలోని జీవరాశులకు ఎలాంటి హాని ఉండదు. ఆర్డర్లకు అనుగుణంగా విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నాం.

# మట్టి విగ్రహాలను పూజిద్దాం

*మొదటిపేజీ తరువాయి...* మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నారు. ఇది మంచి కార్యక్రమం, మట్టి గణపతి పర్యావరణానికి అనుకూలం. గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రజలందరూ బాధ్యతగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించాలన్నారు. తద్వారా మన చుట్టూ ఉన్న వాతావరణం కలుషితం కాకుండా భవిష్యత్ తరాలకు కూడా స్వచ్ఛంగా అందించగలుగుతామని తెలిపారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైనది



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06) :
విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తారని శామీర్ పేట ఎంపీడీవో మమతాబాయి అన్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలం లోని వివిధ పాఠశాల లకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ వసంత కుమారి ఆధ్వర్యంలో సన్మానించారు. శామీర్ పేట మండలం, తూముకుంట మున్సిపల్, మూడు చింతలపల్లి మండలంలోని వివిధ పాఠశాలల్లో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయుల ను ఘనంగా సన్మానించారు. వీరితో పాటు జిల్లాలో ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులను సైతం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యు టీ ఎఫ్ శామీర్ పేట మండల అధ్యక్షుడు తిరుమలేశ్, టీ పీ ఆర్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, పీఆర్‌టీ యుటీఎస్ మండల అధ్యక్షుడు మహేష్, మూడు చింతల పల్లి మండల, పీ ఆర్ టీ యు టీ ఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, శామీర్ పేట టీ యు టీ ఎఫ్ అధ్యక్షుడు రాజు, మూడు చింతల పల్లి టీ యు టీ ఎఫ్ అధ్యక్షుడు మోహన్ బాబు, భాను ప్రకాష్,, రవీంద్ర చారి, ప్రధానోపాధ్యాయులు గోపాల్, కమలాకర్, భాగ్యమని, సుబ్బారావు, వివిధ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని గంటలోపే పట్టుకున్న పోలీసులు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06) : తప్పిపోయిన బాలుడిని గంటలోపే శామీర్ పేట పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం శామీర్ పేట క్రిస్టిన్ ఆశ్రమం నుంచి సుమారు 10 సంవత్సరాల వయస్సు ఉన్న ఒక బాలుడు కనిపించడంలేదని శామీర్ పేట పోలీసు స్టేషన్‌కి సమాచారం అందింది. ఈ సమాచారాన్ని అందుకున్న వెంటనే, మూడు బృందాలను ఏర్పాటు చేసి వెతకడం ప్రారంభించారు. ఒక గంటలోపే పెట్రోలింగ్ సిబ్బంది బాలుడిని విజయవంతంగా కనుగొన్నారు. అతన్ని ఆశ్రమ అధికారులకు సురక్షితంగా అప్పగించారు. ఈ శోధనలో పోలీసులు చురుకుగా పాల్గొని అత్యంత వేగంగా ఘటనాస్థలికి చేరుకుని బాలుడిని కనుగొన్నారు. ఈ విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులు మిస్సింగ్ బాలుడి తక్షణ ఆచూకీ కోసం చేసిన వేగవంతమైన, సమర్థవంతమైన చర్యల కోసం సంబంధిత పోలీసు అధికారుల కృషిని అభినందించినట్లు శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ తెలిపారు.

# కందుకూర్‌ను మున్సిపాలిటీగా చేయాలి : కేఎల్‌ఆర్‌కు కాంగ్రెస్ నేతల వినతి

★ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం

★ఫోర్త్ సిటీ, మెట్రో రాకతో మహానగరంగా మారనుంది

★కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 06): కందుకూరు మండలానికి నాల్గో సిటీ రావటంతో ఈ ప్రాంతం మహానగరంగా మారనుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో శుక్రవారం కేఎల్‌ఆర్ ను కలిసి కందుకూరు ను మున్సిపాలిటీగా మార్చాలని హస్తం నేతలు కోరారు. జనాభా పెరగటం, ఫార్మాసిటీ, ఫోర్త్ సిటీతో మరింత అభివృద్ధి కానుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలోని 16 గ్రామాలను విలీనం చేసి మున్సిపాలిటీగా మారిస్తే బాగుంటుందని కందుకూరు మండల నాయకులు కేఎల్‌ఆర్ దృష్టికి తెచ్చారు. ఈమేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందిస్తామని కేఎల్‌ఆర్ హామీ ఇచ్చారు. ఇప్పటికే మహేశ్వరం మండల కేంద్రాన్ని 12 గ్రామపంచాయతీలతో మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ చేసి సీఎంవోకు పంపుతామని కేఎల్ ఆర్ కాంగ్రెస్ నేతలకు చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మహానగరంగా మార్చుతామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని కేఎల్‌ఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి,సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ, మదన్ పాల్ రెడ్డి,ఏకుల మహేందర్,ఎగ్గిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న నాలుగు డి.ఎలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి

★పిఆర్‌టియు సభ్యత్వనమోదులో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): ఉపాధ్యాయులకు బకాయి ఉన్న నాలుగు డి.ఏలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించి ఫిట్‌మెంట్ 50శాతం పీఆర్‌సితో పాటు ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ కోరారు. అదేవిధంగా జూలై మాసంలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు వేతనాలు నేటి వరకు అధికారులు ఖజానాకు జమచేయలేదని, ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి బదిలీ అయిన ఉపాధ్యాయుల సప్లమెంటరీ జీతాల బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి ప్రాథమిక పాఠశాలతో పాటు నాగిల్ల, మాడ్గుల, గుడితాండ ప్రాథమికపాఠశాలలు, కొల్కులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగిల్ల, మాడ్గుల, అవురుపల్లి, ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం పిఆర్‌టియు సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పిఆర్‌టియు మండలకమిటి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోవర్ధన్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉన్నారని, విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు కావున వెంటనే జిల్లాలో వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద ఉపాధ్యాయులకు డిప్యూటేషన్




ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో రంగారెడ్డి జిల్లాలో రేషనలైజేషన్ చేసి తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నారని, అట్టి ఉపాధ్యాయుల పోస్టులను విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలల్లోకి మార్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా డీఎస్సీ అపాయింట్‌మెంట్ల కన్న ముందే జిల్లాలో రేషనలైజేషన్ చేయాలని పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ కోరారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదులో పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం మండల శాఖ ప్రధాన కార్యదర్శి లాలునాయక్, నాయకులు సుధాకర్, అన్నెపాక రామలింగం, శివకుమార్ ,శివకుమార్, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, జాక్వీమ్‌రెడ్డి, రఘు, జానకిరామ్ నాయక్, నవీన్‌రెడ్డి తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

–సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 6)ః పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం చేవెళ్లలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను, ఇండ్లు కూలిపోయిన పేదలకు ప్రభుత్వం తక్షణమే అందించాలన్నారు. వర్షాల వల్ల మరణించిన కుటుంబాలకు రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులైన వారికి తెల్లరేషన్‌కార్డులు వెంటనే జారీ చేయాలన్నారు. చేవెళ్లలో సర్వే నెం. 75లో ఇండ్ల స్థలాల్లో కోసం గుడిసేలు వేసుకున్నవారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, నాయకులు శ్రీను, జంగయ్య, గోపాల్‌రెడ్డి, మక్బుల్, శివ, మహిళా సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు మంజుల, సీనియర్ నాయకులు శౌరీలు, లలిత, యాదగిరి, పెంటయ్య, సాయిలు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## ముక్కోటి దేవతలను.... పూజించే హిందువులపై డిప్యూటీ మేయర్ చేసిన వ్యాఖ్యలు తగ్గవు

★డిప్యూటీ మేయర్ మాటలు హిందువుల మనోభావాలు దెబ్బతీశాయి...

★బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 06): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి విమర్శించారు. శుక్రవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇటీవల పత్రికా విలేకరుల సమావేశంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ ప్రభుత్వ పాఠశాల కళాశాలలపై సమస్యలకు హిందువుల పండుగలను పోల్చి పాఠశాలలపై ఇంత ఖర్చు హిందూ పండుగలకు అంత ఖర్చు అవుతుందని హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా అధికారంలో ఉండి మేయర్ కానీ డిప్యూటీ మేయర్ కానీ హిందువులను గౌరవించలేదని వారి పండుగలను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు డిప్యూటీ మేయర్ కు విద్యార్థులు విద్యాసంస్థల గురించి గుర్తు వచ్చింది కానీ గతంలో బాలాపూర్ లో జరిగిన విద్యార్థి హత్య గురించి మేయర్ కానీ డిప్యూటీ మేయర్ కానీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమని చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడవద్దని ఆయన హితవు పలికారు.

## మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణం కాపాడుదాం...



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 06)ః మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణం కాపాడుదాం అని రామక్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ప్రారంభం కానున్న వినాయక నవరాత్రులను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని నాయకులు రామక్రిష్ణారెడ్డి మట్టి వినాయక ప్రతిమలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్ధొలు శ్రీరాములు, నాయకులు రాజిరెడ్డి, ఏర్పుల కుమార్, శ్రవణ్, గంఘాధర్, ఆరిఫ్, మాల్యాద్రి నాయుడు, హరి తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిల్వ లేకుండా చూడాలి.....



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 06)ః నీటి నిల్వ లేకుండా చూడాలని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 5,17,19 వార్డులలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ సిబ్బందితో కలిసి కాలనీలలో పర్యటించి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమలు ఎలా వ్యాప్తి చెందుతాయి, డెంగ్యూ, మలేరియా బారి నుండి ఎలా తప్పించుకోవాలో తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుకూరలతో సంపూర్ణ ఆరోగ్యం : అంగన్‌వాడి టీచర్ వినోద



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 06) : సంపూర్ణ ఆరోగ్యానికి ఆకుకూరలు మంచివని అంగన్‌వాడి టీచర్ వినోద అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని బైరమ్‌పల్లి గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో సెప్టెంబర్ మొదటి వారంలో ఈసీసీ ఈ డే జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి చిన్నారులు తల్లిదండ్రులు హాజరయ్యారు. అనంతరం అంగన్ వాడి టీచర్ వినోద మాట్లాడుతూ... ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఆకుకూరలలో ఐరన్, కాల్షియం లాంటి పోషకాహారంతో కూడిన విటమిన్లు అందుతాయని అన్నారు. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. రోజు తినే ఆహారంలో పప్పులు, ఆకుకూరలు, గ్రుడ్లు, పాలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని వివరించారు. అంగన్‌వాడి చిన్నారులకు పోషకాలు, విటమిన్లతో కూడిన ఆహారాన్ని ఇస్తూ ఆట పాటలతో విద్యను బోధిస్తున్నామని తెలిపారు. పోషకాహారంతోనే బాలలలో వ్యాధి నిరోధక శక్తి వెలువడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట యోధుడు అకాల మరణం – నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):ప్రత్యేక తెలంగాణ కోసం అవిశ్రాంతంగా పోరాడిన నిఖార్సయిన ఉద్యమశిఖరం, పోరాటయోధుడుయువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి శుక్రవారం అకాలంగా మరణించారు.వారి పార్థివదేహానికి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్,బంగారి బలరాం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః గణేష్, మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ... వచ్చే మిలాద్ ఉన్ నబీ వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని, మిలాద్ ఉన్ నబీ, గణేశ్ చవితి, నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే వధంతులను, అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని, వికారాబాద్ అంటేనే మతసామరస్యతను చాటుతుందని, దానిని అందరు కాపాడుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే, సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టరాదన్నారు. నిమజ్జనం రోజున వినాయకులను వరస క్రమంలో పెట్టి ట్రాఫిక్ జామ్ లు కాకుండా చూడాలని, వినాయక ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఒక్క వినాయకుని మండపం దగ్గర,మిలాద్ ఉన్ నబీ ర్యాలీ లలో వాలంటీర్ల పెట్టుకొని పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందన్నారు. ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేశ్, వివిధ కమిటీ ల సభ్యులు మాధవ రెడ్డి, తాశ్వర్ అలీ, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, కరెంట్ డిపార్ట్మెంట్ ఏఈ, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, వికారాబాద్ పట్టణ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మిలాద్ ఉన్ నబీ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

# మహిళల భద్రతే షీ టీం లక్ష్యం...

● కరాటే బాలికలకు ఒక రక్షణ
● తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి...

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల అనుసారంగా తాండూర్ డివిజన్ పరిధిలోని సిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల జినుగుర్తి లో శుక్రవారం మహిళలపై బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితులుగా తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎదుటి వ్యక్తిని గ్రహించే శక్తిని ఇమిడి ఉండాలని విద్యార్థులకు సూచించారు మహిళలు, విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, ప్రతీ మహిళా, విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే 100,108 కాల్ చేయాలని పేర్కొన్నారు కరాటే అనేది ఒక రక్షణ కవచంలా వాడుకోవాలి తప్ప దానిని దుర్వినియోగం చేయరాదని పేర్కొన్నారు మానసికంగా శారీరకంగా అత్తి సమయాలలో ఆ సమయంలో ఏ రకంగా వినియోగించుకుంటే ఎలా ఉంటుందో ఆ రకంగా మైండ్కు పనిచేసే ఉపయోగించుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి, పోలీస్ కళాబృందం ఎం అశోక్ తాండూర్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ శేఖర్, ఆంజనేయులు హనుమంతు యాదగిరి ప్రదీప్వెంకటేష్, ప్రిన్సిపల్ వెంకటమ్మ వైస్ ప్రిన్సిపల్ నీలమ్మ పి ఈ టి మంజుల ఉపాధ్యాయురాలు శ్వేత, లలిత, కవిత, రేణుక అంజలి కవిత శివ లీల కవిత అన్నపూర్ణ శ్రీవిద్య పద్మమ్మ కరెక్టే మాస్టర్ సాయిబ్ అన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలాల్లో నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలి

● ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, తాండూర్ కో-ఆర్డినేటర్ టి. లక్ష్మణ్ శాస్త్రవేత్త


వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః ప్రస్తుతం రాష్ట్రమంతటా కురుస్తున్న అధిక వర్షాల వలన దెబ్బతిన్న వరి మరియు పత్తి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, తాండూర్ కో-ఆర్డినేటర్ టి. లక్ష్మణ్ శాస్త్రవేత్త, సి. యమున గారు రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ శాతం వరి పైర్లు దుబ్బుచేసే దశ నుండి అంకురం మరియు చిరుపొట్ట దశల్లో ఉన్నాయన్నారు. ముందుగా నాట్లు వేసిన కొన్ని జిల్లాలలో మాత్రమే పూత దశలో ఉన్నాయని తెలిపారు. అయితే విస్తారంగా కురిసిన వర్షాల వల్ల చీడపీడల ఉధృతి అధికంగా ఉంటుందని అన్నారు. రాబోయే నెల రోజులు మరింత అప్రమత్తంగా ఉండి పంటను ఎప్పటికప్పుడు గమనిస్తూ చీడపీడలను తొలిదశలోనే గుర్తించి, ఉధృతి ఆర్థిక నష్టపరిమితి స్థాయి దాటితే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ అధిక వర్షాల కారణంగా ప్రస్తుతం వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు మరియు సుడిదోమ ఉధృతి అధికంగా ఉండే అవకాశం ఉంటుందని, కనుక నివారణ చర్యలను రైతులకు సూచించడమైనది గా తెలియజేశారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఎక్కువగా దుబ్బుచేసే దశ నుండి చిరుపొట్ట దశలో అధికంగా ఆశిస్తుందని అన్నారు. పూతదశలో ఉధృతి అధికమయితే దిగుబడిపై గణనీయమైన ప్రభావం చూపుతుందని మరియు ఈ తెగులు యొక్క లక్షణాలు తొలిదశలో పోషక లోపాలకు కొంచెం దగ్గరగా ఉంటాయని, కావున లక్షణాలపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఎండాకు తెగులు ఆశించినప్పుడు అకులపైన పసుపు రంగు నీటి డాగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా పై నుండి క్రిందకు వ్యాప్తి చెంధి, అకుల కొనల నుండి అంచుల వెంబడి ఎండిపోవడం ప్రధాన లక్షణం అన్నారు. ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం వలన తాత్కాలికంగా నిలిపివేయవచ్చన్నారు. వర్షపాతం తగ్గిన అనంతరం మొక్కలు కోలుకోవచ్చని కానీ దిగుబడి మాత్రం తగ్గుతుందని, పొలంలో నీరు నిలువ ఉండకుండా మరుగు నీటిని పత్తి నుండి తొలగించాలని, తొలగించిన తర్వాత 20 కిలోల యూరియా 15 కిలోల పొటాష్ మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని రైతులకు సూచించారు,. నివారణ గాను రైతులు సాధ్యమైనంతవరకు మొక్కల వేరులకు గాలి తగిలేటట్లు చూసుకోవాలని సూచించారు.

## వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

● కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామా ల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికా రాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, పరిగి డిఎస్పీ కరుణా సాగర్ రెడ్డి,సిఐ శ్రీనివాస్ ఆదేశాలమేరకు కుల్కచర్ల మండలంతో పాటు చౌడపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక మండపాల వద్ద గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే గణనాథుని నిమజ్జనం అయ్యేవరకు రాత్రి సమయంలో గణనాథుని మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ఉండాలని, సింగిల్ వైర్లను జాయింట్ లేకుండా ఏర్పాటు చేయాలని, అదే విధంగా విద్యుత్ ఉద్యోగుల సూచనలతో వారి సమక్షంలోనే ఉపయోగించాలన్నారు. అధిక వర్షాలు కురుస్తున్నందువల్ల మండపం లో వర్షం పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జిట్టా అంత్యక్రియలకు దోమ, పరిగి నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు ఉమ్మడి రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు జిట్టా బాలకృష్ణ రెడ్డి అంత్యక్రియలకు పరిగి వికారాబాద్ ప్రాంతాల యువ నాయకులు హాజరు అయి నివాళులు అర్పించారు. జిట్టా బాలకృష్ణ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో యువజన పాత్ర పై ప్రభుత్వం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి యువత పాత్ర తెలి యజేసి తెలంగాణ ఉద్యమంలో యువత కీలక పాత్ర పోషించే విధంగా జిట్టా చేసిన కృషిని దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె.రాజిరెడ్డి గుర్తు చేశారు. తన యావత్ ఆస్తులు కూడా అమ్మి తెలంగాణ ఉద్యమం తో పాటు భువ నగిరి ఏరియాలో ఫ్లోరైడ్ నీటితో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతీ గ్రామంలో ఫిల్టర్లు ఏర్పాటు చేశారని రాజిరెడ్డి పేర్కొని ఇలాంటి నేత కు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ రాజకీయంగా ఏదగకుండా మోసం చేసాయని అన్నారు. భువనగిరిలో ని తన ఫాం హౌజ్ లో జరిగిన అంత్యక్రియల్లో పరిగి బీఆర్ స్ నేత ప్రవీణ్ కుమా ర్ రెడ్డి ఉద్యమ నాయకుడు రామన్న మాదిగ, హరి, నేతలు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలి

ఎస్ఐ ఆనంద్ కుమార్



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః దోమ మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక మండపాల వద్ద గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్ తెలిపారు. గణనాథుని నిమజ్జనం అయ్యేవరకు రాత్రి సమయంలో గణనాథుని మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ఉండాలని, సింగిల్ ఎలక్ట్రిక్ వైర్‌లను జాయింట్ లేకుండా ఎలక్ట్రిసిటీ ఏఈ సూచనలతో వారి సమక్షంలోనే ఉపయోగించాలన్నారు. అధిక వర్షాలు కురుస్తున్నందువల్ల మండపంలోవర్షం పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

పరిగి సీఐ శ్రీనివాస్



పరిగి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః పరిగి మున్సిపాలిటీ తో పాటు పరిగి మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక మండపాల వద్ద వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి గారి ఆదేశాల మేరకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పరిగి సీఐ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ విగ్రహం ఏర్పాటు నుండి గణనాథుని నిమజ్జనం అయ్యేవరకు రాత్రి సమయంలో గణనాథుని మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ఉండాలని సూచించారు. సింగిల్ ఎలక్ట్రిక్ వైర్లను జాయింట్ లేకుండా ఎలక్ట్రికల్ ఏఈ సూచనలతో వారి సమక్షంలోనే ఉపయోగించాలన్నారు. అధిక వర్షాలు కురుస్తున్నందువల్ల మండపంలో వర్షం పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనిపేర్కొన్నారు.

# హార్ట్‌ఫుల్‌నెస్‌లో అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఉపకులపతుల జాతీయ సదస్సు





నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతివనం హార్ట్‌ఫుల్‌నెస్ కేంద్రంలో శుక్రవారం హెర్ట్‌ఫుల్‌నెస్, భారత ప్రభుత్వ సంస్థ ఐసిఏఅర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, ఆచార్య కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఉపకులపతుల జాతీయ సదస్సును ప్రారంభమైంది. రెండురోజులపాటు కొనసాగే ఈసదస్సుకు డేర్-డీజీ, ఐసియార్ సెక్రెటరి డాక్టర్ హిమాంశు పాఠక్ , డిప్యూటి డిజీ, వ్యవసాయ విద్య ఐసియార్ డాక్టర్ ఆర్.సి. అగ్రవాల్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హార్ట్ ఫుల్‌నెస్ గ్లోబల్ గురు దాజీతో కలిసి జ్యోతిప్రజ్వళనగావించి సదస్సును ప్రారంభించారు. అనంతరం వైస్ ఛాన్సర్లని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వ్యవసాయ విద్యా విధానం, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలు, వ్యవసాయంలో సాంకేతికత, మరియు యువత శిక్షణపై చర్చించారు. అనంతరం ధ్యానం చేయడం జరిగింది. ఈ జాతీయ సదస్సులో 62 యూనివర్సిటిల వైస్ ఛాన్సలర్లు, 11మంది ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయులు రామలింగంకు ఘనసత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06):మాడ్గుల మండలం కొల్కులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న అన్నెపాక రామలింగం ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికయ్యారు.గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు చేతులమీదుగా సత్కారం, జ్ఞాపికను అందుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉత్తమ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన అన్నెపాక రామలింగంను శుక్రవారం పీఆర్‌టియు ఉపాధ్యాయసంఘం జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్, మండలకమిటి ప్రధాన కార్యదర్శి లాలునాయక్, సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం నాయకులు సుధాకర్, శివకుమార్ ,శివకుమార్, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, జాక్వీమ్‌రెడ్డి, రఘు, జానకిరామ్ నాయక్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): కడ్తాల్ మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారికి శుక్రవారం కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ ఘనసత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కడ్తాల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్యతో పాటు ఉపాధ్యాయులు భీముడు, జ్యోతిర్మయి, మరో ముగ్గురు ఉపాధ్యాయులు గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా విద్యాధికారి ప్రకటించి సత్కరంగావించారు. ఈమేరకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారికి మాజీ జడ్‌పిటిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభ్యుధయంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని, సమాజానికి గురువులే మార్గదర్శులని కొనియాడారు. కడ్తాల్ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం ఆనందంగా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ ఎంపీటీసీ, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా కార్యదర్శి పాత్లావత్ లచ్చిరామ్ నాయక్, మాజీ సర్పంచులు ముదివెంటి సులోచనసాయిలు, హరిచంద్ నాయక్, యాదయ్య, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణాచారి, మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు నర్సింహ్మా, కృష్ణ, అంజి, రాఘవేందర్, వెంకటేష్, గణేష్, జంగయ్య, మహేష్, అంజి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం

**- పర్యావరణాని కాపాడుదాం -పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 6)ః మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు అన్నారు. చేవెళ్ల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు సహకారంతో శుక్రవారం చేవెళ్ల హనుమాన్ మందిరంలో భక్తులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మట్టి వినాయకుడిని పూజించి... ప్రకృతిని కాపాడేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలన్నారు. ప్యారిస్ ఆఫ్ ప్లాస్టర్‌తో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల పర్యావరణానికి హానీ కలగడంతో పాటు నిమజ్జనం తర్వాత నీరు కలుషితమవుతుందన్నారు. వినాయక చవితి ప్రకృతితో ముడిపడి ఉంటుందన్నారు. మట్టి వినాయకుడి ప్రతిమను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మనవంతు బాధ్యతను నిర్వర్తించినట్టు అవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పంతులు కృష్ణన్, చేవెళ్ల ప్రెస్‌క్లబ్ పాత్రికేయులు రాకేష్, సున్నపు ప్రవీణ్, రాఘవేందర్, భక్తులు బ్యాగరి సత్తయ్య, వెంకటేష్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నర్సప్పగూడ మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేల నివాళి



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో శుక్రవారం మాజీ సర్పంచ్ గోవిందు ముసిలయ్య 10వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్, మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, పలువురు నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ ముసిలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్‌పి వైస్ చైర్మన్‌లు మాట్లాడుతూ రాజకీయనేతగా, సర్పంచ్‌గా, ఎంపిటిసిగా గోవిందు ముసిలయ్య ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోవిందు కుటుంబ సభ్యులు, తాజా మాజీ సర్పంచ్ గోవింద్ అశోక్, గోవిందు యాదయ్య, గోవిందు యాదయ్య పోచయ్య సత్యం, గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుండి హాజరైన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# దోమల నివారణకు ప్రజలు కృషి చేయాలి

**- డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06) : దోమల నివారణకు ప్రజలు కృషి చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా హిమాయత్ సాగర్, ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు, ఎల్‌వీ ప్రసాద్ దగ్గర పంచర్ షాపులను తనిఖీ చేశారు. టైర్లలో ఉన్న నీటిని తొలగించి నీటి నిల్వ లేకుండా, దోమల గుడ్లు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకున్నారు. కార్పోరేషన్ పరిధిలోని 22 డివిజన్లలో పంఛన్ షాపులను తనిఖీ చేశారు. పంచర్ షాపు యజమానులు ప్రతి రోజు టైర్లను పరిశీలించి అందులో నీరు నిల్వ ఉండకుండా చేయాలని వారిని ఆదేశించారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని దోమల నిర్వాహణకు చొరవ చూపాలన్నారు. దోమల వృద్ధిని అరికడితే సీజనల్ వ్యాధుల ప్రభావం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ చందు, సిబ్బంది సాయి, రాము, ముడావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి కరెంటు కష్టాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):జల్ పల్లి పురపాలిక పరిధి శ్రీరామ కాలనీలో వర్షం పడితే కరెంట్ కష్టాలు తప్పడం లేదంటున్నారు కాలనీ ప్రజలు. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి శ్రీరామ కాలనీలో విద్యుత్ హై,లో వోల్టేజ్ కారణంగా గృహోపకరణాలు దగ్ధమయ్యి,టీవీ,ఫ్రిడ్జ్ ఫ్యాన్లు కాలిపోయని ఆవేదన చెందుతున్నారు.చినుకు పడితే రోడ్లు చిత్తడవుతాయి, కానీ శ్రీరామ కాలనీలో చినుకు పడితే కరెంటు కష్టాలు తప్పవంటున్నారు. వర్షాలు పడితే ట్రాన్స్ఫారంలలో విద్యుత్ సరఫరాలో ఏర్పడే సాంకేతిక కారణాలవల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని,విద్యుత్ అధికారులు నిర్లక్ష్యమే దీనికి కారణమని కాలనీ ప్రజలు చెబుతున్నారు. వర్షాలు పడినప్పుడు కరెంటు సమస్యలు తలెత్తకుండా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఈనెల 9న డిఎంహెచ్‌ఓ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయాలి



కందుకూరు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 06): ఈనెల 9న రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్‌ఓ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయాలని సిఐటియు కందుకూరు మండల కన్వీనర్ బుట్టి బాల్ రాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆశా వర్కర్లతో కలిసి లేమూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు స్వరూప మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా బాల్రాజ్ మాట్లాడుతూ.... ఆశ వర్కర్లకు పలు సర్వేల సందర్భంగా ప్రభుత్వం గత సంవత్సరము 23-24 బడ్జెట్ లో ఆశా వర్కర్లకు నిధులు విడుదల చేయగా, దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించినట్లు ప్రభుత్వం విడుదల చేసిన డబ్బులు ఇప్పటి వరకు ఆశ వర్కర్లకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్నారు. డిఎంహెచ్‌ఓ నిర్లక్ష్యం పట్ల సిఐటియు రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిఎంహెచ్‌ఓ ఆఫీసులో అన్ని జిల్లాలలో ముట్టడి చేసి ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను ఎందుకు ఆశ వర్కర్లకు ఇవ్వలేదు సమాధానం చెప్పేంతవరకు నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 9 తారీఖున తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్ల సంఘం సిఐటియు పిలుపుమేరకు డిఎంఎస్‌ఓ ఆఫీస్ లో ముట్టడి నిర్వహిస్తుందని, గతంలో కంటి వెలుగు లాంటి అనేక రకాల సర్వేలు చేయించి డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం కేటాయించిన డబ్బులను ఆశలకు చెందకుండా నిర్లక్ష్యం వహిస్తున్న డి ఎం హెచ్ ఓ డబ్బులు విడుదల చేసేంతవరకు ఈ యొక్క కార్యక్రమం కొనసాగుతుందని దానికి సంబంధించి రంగారెడ్డి జిల్లాలోని ఆశలంతా డిఎంహెచ్‌ఓ ఆఫీస్ కు పెద్ద ఎత్తున తరలిరావాలని బాల్ రాజు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆశ వర్కర్లు సుశీల, విజయలక్ష్మి, సంధ్య,, లత సుజాత, కవిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి నిమజ్జన చెరువుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● నిమ్మజ్జనానికి 17 చెరువులు
● మేడ్చల్ కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః వినాయక చవితి సందర్బగా వినాయకుడి నిమజ్జనం చెరువుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని,వినాయక చవితి నవరాత్రులు శాంతి యుతంగా జరిగేందుకు అధికారుల సమన్వయం తో పని చేయాలని కలెక్టర్ గౌతం అధికారులను ఆదేశించారు. ఈనెల 7వ తేదిన వినాయక చవితి పండుగ, 17న వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని 17 చెరువులలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, చెరువుల దగ్గర జిల్లా యంత్రాంగానికి అనుసంధానంగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. నోడల్ అధికారులు తమ పరిధిలోని వినాయక మండపాల దగ్గర ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ తెలిపారు. పండగ మొదలు మూడువ రోజు నుండే వినాయకుల నిమజ్జన కార్యక్రమం మొదలవుతుందని, ప్రతి ట్యాంక్‌కు నియమించబడిన ప్రత్యేక అధికారులు ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని మరియు పోలీసు, జీహెచ్ఎంసి, ఎలక్ట్రికల్,ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, వంటి సంబంధిత శాఖల సమన్వయంతో గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని శాంతియుతంగా మరియు సాఫీగా పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్/హెచ్ ఎండబ్ల్యూఎస్, రవాణా, నీటిపారుదల, మత్స్య, రెవెన్యూ. అవసరమైన చర్యలు తీసుకోవాలని మరియు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనల మేరకు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ కమీషనర్లు, తహాసీల్దార్లు తమ పరిధిలోని చెరువులే కాకుండా ఇతర కుంటలు, చెరువుల పర్యవేక్షించాలని అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

**ప్రతి చెరువు వద్ద ప్రత్యేక అధికారులు:**

1. మేడ్చల్ సుతారి చెరువు
వసంత లక్ష్మి ఎంపీడీఓ ఫో.నం. 9849903330
2. మేడ్చల్ పెద్ద చెరువు వద్ద
నాగి రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఫో.నం. 7032898999,
3. ప్రగతి నగర్ ట్యాంక్ బాచుపల్లి,
సౌజన్య మున్సిపల్ కమిషనర్, నిజాంపేట్ పోన్. నం.7729003999,
4. నల్ల చెరువు ఉప్పల్ జి. ఆంజనేయులు
డిప్యూటీ కమిషనర్ ఉప్పల్,ఫోన్ నం.8008103667,
5. వెన్నెలగడ్డ చెరువు కుత్బుల్లాపూర్
వై.నర్సింహ కమిషనర్ కుత్బుల్లాపూర్,ఫోన్. నం.9989930159.
6. పరికి చెరువు కుత్బుల్లాపూర్
ఎల్.పి.మల్లయ్యకు డిప్యూటీ కమిషనర్ గాజులరామారం,ఫోన్. నం 6309529286,
7. ఐడిఎల్ ట్యాంక్ వద్ద కూకట్‌పల్లి
టి.శ్యామ్ ప్రకాష్ ఆర్‌డిఓ, మల్కాజ్గిరి డివిజన్, 7995073753;
8. హస్మత్పేట్ బోవెన్ చెరువు
బాలానగర్ కృష్ణయ్య కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్, 7337557245;
9. సున్నం చెరువు కూకట్‌పల్లి
జె స్వామి తహాశీల్దార్ కూకట్‌పల్లి, 7995073755;
10. శామీర్‌పేట సరస్సు శామీర్‌పేట ఆర్.మమతా బాయి
శామీర్‌పేట ఎంపీడీఓ 9849903332;
11. సఫిల్‌గూడ ట్యాంక్ మల్కాజిగిరి మల్కాజిగిరి
డిప్యూటీ కమిషనర్ జి.రాజు 7331189762, 9154899636;
12 కొత్త చెరువు అల్వాల్ వి. శ్రీనివాస్ రెడ్డి
డిప్యూటీ కమీషనర్ అల్వాల్,8985409173;
13. సూరారం చెర్వు (లింగం)కుత్బుల్లాపూర్
ఎ రెహమాన్ ఖాన్ తహశీల్దార్, కుత్బుల్లాపూర్ 7995073757;
14. ఎదులాబాద్ ట్యాంక్ ఘట్కేసర్ షబీర్ అలీ మున్సిపల్
కమిషనర్, ఘట్కేసర్, వేమన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ పోచారం, 9154083769, 9154812771;
15. కాప్రా చెరువు కాప్రా ముకుంద్ రెడ్డి
డిప్యూటీ కమీషనర్ కాప్రా,900011302;
16. రాంపల్లి చెరువు వద్ద నాగారం మున్సిపల్ కమిషనర్
రాజేంద్ర కుమార్,7075596119;
17. చెర్లపల్లి చెరువు వద్ద సుచరిత, కప్రా తహశీల్దార్7995073748;

పైన పేర్కొన్న మునిసిపల్ కమీషనర్లు మరియు తహశీల్దార్లందరూ తమ అధికార పరిధిలోని అన్ని ఇతర ట్యాంకులు/చెరువుల సంరక్షణను చూసుకోవాలి. అయితే ప్రజల శాంతి భద్రతల నిమిత్తం నిమజ్జనం కోసం సంబంధిత శాఖల వారు వారి వారి సిబ్బందితో, అవసరమైన పరికరాలను సక్రమంగా మోహరించి ప్రాథమిక కనీస ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.

# వెస్టీజ్ ప్రొడక్ట్స్‌పై అవగాహన సదస్సు

● ఆరోగ్యం, ఆదాయం, ఆనందం వెస్టీజ్ తోనే సాధ్యం : యూసీడీ



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః
మండల కేంద్రంలో మైనార్టీ కమ్యూనిటీ హాల్ యందు వెస్టీజ్ బ్రౌన్సు డైరెక్టర్ అక్బర్ బాబా అధ్యక్షతన వెస్టీజ్ ప్లాన్ ప్రొడక్ట్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేచురల్ ప్రొడక్ట్స్ ఆరోగ్యానికి వ్యవసాయానికి ఎంతగానో ఉపయోగపడతయన్నారు. డైరెక్ట్ మార్కెటింగ్ ద్వారా కస్టమర్లకు అన్ని రకాల బెనిఫిట్స్ ను వివరించారు, ఎలాంటి పెట్టుబడి లేకుండా మీకు ఉన్న పరిచయాలతో వెస్టీజ్ అనే మల్టీ ఇంటర్నేషనల్ కంపెనీలో ఎలాంటి రుసుము చెల్లించకుండా మీ పేరు నమోదు చేసుకొని రోజుకు 1-2 గంటలు పనిచేయడం ద్వారా నెలకు పదివేల నుండి లక్ష రూపాయల వరకు సంపాదించుకునే సువర్ణ అవకాశం ఉందని కంపెనీ యూనివర్సిటీ క్రౌన్ డైరెక్టర్ జుంటుపల్లి కర్నే వెంకట్ రాములు తెలిపారు.కంపెనీ ఏర్పడి 20 సంవత్సరాల కాలంలో కోట్ల మంది ఉపాధి పొందుతున్నారు.18 సంవత్సరాలు పొందిన ప్రతి ఒక్కరు అదనపు ఆదాయం ఈ కంపెనీ ద్వారా పొందవచ్చు అన్నారు. ఇక్కడ చదువుతో సంబంధం లేకుండా జీవితంలో ఏదైనా సాధించాలి అని పట్టదాలతో కృషి చేస్తే ఉన్నతమైన మీ కలలను సహకారం చేసుకునే అవకాశం కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ డైరెక్టర్లు శ్రీనివాస్ గౌడ్,పశువుల రమేష్ కుమార్ వెస్టీజ్ టీం సభ్యులు జి.మాధవరెడ్డి,బుగ్గప్ప, హనుమంతు,మైనుద్దీన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్లలో పోషణ మాసం కార్యక్రమాలు



అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి టీచర్ మల్లమ్మ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పోషణ అభియాన్ పథకం గర్భిణీస్త్రీలకు, బాలింతలు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ అంగడి మల్లమ్మ అన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన పోషణ మాసం మహోత్సవంలో భాగంగా శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల తండా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు, తల్లిదండ్రులు, బాలింతలకు పౌష్టికాహారన్ని తీసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మల్లమ్మ మాట్లాడుతూ... గర్భిణులు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయటపడుతూనే ఉన్నాయని వాటి నివారణ కోసం పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా,శిశు సంక్షేమ శాఖ సెప్టెంబరు 30వరకు పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, గిరిజన మహిళలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

# చెల్లాపూర్‌లో రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే



రైతుల నుండి వివరాలు సేకరిస్తున్న మండల వ్యవసాయ అధికారి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు లక్షల రుణమాఫీకి అర్హత ఉండి వివిధ కారణాలతో రుణమాఫీ పొందని వారికోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని ఉమ్మడి కుల్కచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి వీరాస్వామి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీకి అర్హత ఉండి రేషన్ కార్డ్ లేని వారికి కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని కుల్కచర్ల, చౌడపూర్ మండలాల పరిధిలో నిర్ధారణ చేయవలసిన రైతుల వివరాలను ఇంటింటికి వెళ్లి సేకరించి కుటుంబ సభ్యుల నిర్ధారణ యాప్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కష్టపడితే లక్ష్యసాధన సులభం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః విద్యార్థులు తమ లక్ష్యసాధనలో విజయం సాధించాలంటే క్రమశిక్షణతో కష్టపడితే లక్ష్యం సులభం అవుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కిష్టారెడ్డి, కూర జయదేవ్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేరెంట్ గెస్ట్‌గా అలీముద్దీన్, కళాశాల పూర్వ విద్యార్థి అతిథిగా డాక్టర్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్లు మాట్లాడుతూ భారతదేశాన్ని జగద్గురువుగా నిలపాలంటే అందరూ కూడా దేశభక్తి సామాజిక సేవా భావన కలిగి ఉండాలని అన్నారు. ఈనాడు అమెరికాలో అగ్రస్థానంలో అన్ని రంగాలలో భారతీయులు సేవలందిస్తున్నారని, సంకల్ప బలం ఉంటే ఏ రంగంలోనైనా రాణించ వచ్చునని దానికి మన ముందు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని, విద్యార్థులు తల్లిదండ్రుల గౌరవాన్ని నిలుపుతూ, వారి ఆశలు, ఆశయాలు నెరవేర్చలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

● ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
● యువ నాయకులు యాదగిరి గౌడ్



పూడూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ఉత్తమ పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కీలకమని యువ నాయకులు యాదగిరి గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చన్గోముల్ గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ని స్మరించుకుంటూ గురువుల గొప్పతనాన్ని గుర్తు చేశారు భావిభారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లింగప్ప, నాయకులు సుధాకర్ గౌడ్, అంజాత్ ఖాన్, వెంకటయ్య, నర్సింలు, నవీన్, మల్లేష్, బీజేవైఎం రాజు, నరేష్, బిక్షపతి, ప్రవీణ్, రమేష్, పాండు, మాణిక్యం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం బాటిల్ల ఖరీదు.. స్నేహితుడి ప్రాణం..

## ★ స్నేహితులే దొంగలై.. ప్రాణం తీసుకున్న వైనం ★ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి వెల్లడి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః మద్యం బాటిల్ల కోసం స్నేహితుని ప్రాణం తీసిన ఘటన తాండూరు మండల పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తాండూర్ డిజైన్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి వివరాల ఎవెల్లడించారు. పెదేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం రోజుల క్రితం ఓ వ్యక్తి సు ద్ధ గనిలో అనుమానస్పదగా మృతి చెందాడు. ఈ విషయమే మృతుడు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా ఇద్దరు వ్యక్తులు సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్, రుద్రారం గ్రామానికి చెందిన నరేష్ లను అనుమానంతో అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో విచారించగా శ్రీకాంత్, నరేష్ లు ఇద్దరూ తరచుగా దొంగతనాలు చేస్తూ పలు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. దొంగతనాలకు పాల్పడుతున్న వీరు రుద్రారం గ్రామానికి చెందిన రమేష్ తో స్నేహం చేసుకొని పలు దొంగతనాలకు పాల్పడ్డారు. ఒక కారులో కెమెరాను దొంగిలించగా , మరో దగ్గర కల్లు కాంపౌండ్ లో 13 లిక్కర్ క్వార్టర్ బాటిల్లను దొంగిలించారు. ఈ విధంగా దొంగతనాలకు పాల్పడుతున్న వీరు ఓ రోజు దొంగతనాల వాటాల కోసం గోపాల్‌పూర్ గ్రామ శివారులోని సుద్ధ గని వద్ద వాటాలను పంచుకునేందుకు సిద్ధమయ్యారు. వాటాలలో లిక్కర్ బాటిల్లో 13 ఉండగా అందులో చనిపోయిన వ్యక్తి రమేష్ కు ఆ ఇద్దరి స్నేహితుల మధ్య విభేదాలు రావడంతో గొడవకు దారితీసింది. దొంగతనం విషయంపై తనకు మద్యం సీసాలు ఎక్కువగా ఇవ్వకుంటే అందరికీ చెప్తానని స్నేహితులతో తగాదాకు దిగాడు. దీంతో ఇద్దరు స్నేహితులు శ్రీకాంత్ ,నరేష్ దొంగతనం బయటపెడతాడొఅని మద్యం మత్తులో రమేష్ ను బెల్టుతో గొంతుని నులిమి హత్య చేశారు. నిందితులు పోలీసుల విచారణలో ఇద్దరు హత్య చేసినట్లు ఒప్పుకొనగా , నిందితుల దగ్గర నుండి మద్యం సీసాలు, ఒక కెమెరా, హత్యకు ఉపయోగించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ హత్య కేసును త్వరగా చేదించినందుకు డిఎస్పి పోలీసులను అభినందించారు. తాండూర్ రూరల్ సీఐ డి. అశోక్ పేద్దేమూల్ ఎస్సై గిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం బస్తీ బాట పట్టిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## ★ రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే
## ★ సమస్యల మొర పెట్టుకున్న జనం





తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః సమస్యల పరిష్కారం కోసం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బస్తీ బాట పట్టారు ఇందులో భాగంగానే శుక్రవారం నాడు తాండూరు టౌన్ లో నీ మల్ రెడ్డి పల్లి,గొల్లచెరువు, పాత తాండూరు తదితర ప్రాంతాలను పరిశీలించారు గొల్ల చెరువును, రోడ్లకు ఉన్నా బ్రిడ్జి లను, రోడ్లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే చిలుక వాగు, గొల్ల చెరువు , ప్రాంతాలలో నెలకొని ఉన్న కబ్జాలకు ఫుల్ స్టాఫ్ పెడుతమని అన్నారు. అన్నీ సర్వేలు పూర్తి చేశాం అని ఇక పనులకు శ్రీకారం చుట్టాలి అని ఆయన అన్నారు. ప్రజలకు ఎవరూ ఇబ్బందులు కల్గించ వద్దు అని ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటి ఛైర్మన్ బాల్ రెడ్డి, కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేతలు ధారసింగ్, కరణం పురుషోత్తం రావు,నర్సింహులు, ప్రభాకర్ గౌడ్, పలువురు కౌన్సిలర్స్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పీఆర్‌టియు రాజీలేని పోరాటం

## ★ఆమనగలు మండల నూతన కార్యవర్గ ఎన్నికలో పిఆర్‌టియు జిలా అధ్యక్షులు గోవరన్‌యాదవ్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం రాజీలేని పోరాటాలు సాగిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న 4 డి.ఏలు, 50% పీఆర్‌సిను వెంటనే ప్రకటించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బస్టాండ్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టియు ఉపాధ్యాయసంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి పీఆర్‌టయు మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా పిఆర్‌టియు ఆమనగల్లు మండల అధ్యక్షులుగా ఎ.మల్లేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎ.మాధవరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా కె.భాస్కరరావు, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎస్. మమత, కార్యదర్శిగా నల్‌రాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు పాలక ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి పిఆర్‌టియు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు టి.వెంకట్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రాజేందర్‌రెడ్డి, నరోత్తమ్‌రెడ్డి, పద్మావతి, జంగయ్య, రాఘవేందర్, సుదర్శన్, చందర్ , లాలు, శంకర్, షహవర్, లలితా పరమేశ్వరి, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను మొగిలిగిద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి విజయ్ కుమార్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే పాఠశాలకు వెళ్లి అక్కడి సమస్యలను పరిశీలించారు. వెంటనే పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని తన వేతనం నుంచి ఒక లక్ష రూపాయల నగదును అంధజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి పేదింటి బిడ్డ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు


## ★ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మండపాల వద్ద కరెంట్, లైటింగ్ వంటి వైర్ల దగ్గర జాగ్రత్తగా ఉంటూ ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. పండుగను భక్తి శ్రద్దలతో ఆనందంగా జరుపుకోవాలని కలెక్టరు అన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

## ★మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి
## ★మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06): మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షిద్దామని మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి కోరారు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని కందుకూరు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. విఘ్నాలు తొలగించే వినాయకుని ఆశీస్సు లతో ప్రజలకు ఆయు రారోగ్యాలు, సుఖసంపదలు కలగాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ మన పర్యావరణాన్ని కాపాడుతూ, సంప్రదాయాన్ని పాటిస్తూ ఈ వినాయక చవితి పండుగను మట్టి గణపతులతో ఘనంగా జరుపుకుందామని అన్నారు.

# జై బోలో గణేష్ మహారాజ్ కీ...

## ● నేడు వినాయక చవితి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06): ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరుల పుత్రుడు గణపతి తండ్రి వల్ల తలను పోగొట్టుకోవాల్సి వచ్చింది. హిందూ సాంప్రదాయంలో వినాయకుడు సకల దేవతాగణములకు అధిపతి. ఏ పనులు తలపెట్టిన విఘ్నాలు లేకుండా కాపాడేవాడు. చివరకు ఏ శుభకార్యాలు తలపెట్టిన ముందుగా పూజలు అందుకునే ఆది దేవుడు.

**వినాయక చవితి విశిష్టత..**

మట్టి విగ్రహాలను వాడవాడల ఏర్పాటు చేసుకుని అంగరంగ వైభవంగా నిర్వహించుకునే ఈ వినాయక చవితి ఎందుకు జరుపుకుంటారో తెలుసుకుందాం. పూర్వం గజాసురుడు అనే రాక్షసుడు పరమశివుడి కోసం ఘోర తపస్సు చేస్తాడు. దీనికి ప్రసన్నమైన శివుడు.. ఏ వరం కావాలో కోరుకోమంటాడు. దీనికి ఆ రాక్షసుడు 'నీవు ఎల్లప్పుడు నా ఉదరంనందే నివసించాలి అంటాడు' శివుడి అతని కోరికను మన్నించి గజాసురుడి కడుపులో ప్రవేశించి అతని ఉదరంలో నివసించసాగాడు. విషయం తెలుసుకున్న పార్వతీదేవి.. విష్ణువు వద్దకు వెళ్లి 'నా భర్తను భస్మాసురుడి నుంచి కాపాడినట్లుగా.. గజాసురుడి నుంచి కూడా రక్షించమని వేడుకుంటుంది. దీనికి ఉపయం ఆలోచించిన విష్ణుమూర్తి దీనికి గంగిరెద్దు మేళమే సరైందని.. శివుడి ద్వారపాలకుడైన నందిని గంగిరెద్దుగా మారుస్తాడు. మిగతా బ్రహ్మాదిదేవతలను వివిధ వాయిద్యాకారులుగా మార్చి గజాసురుడి పురానికి వెళ్లి నందిని ఆడించారు. అందుకు తన్మయత్వం చెందిన గజాసురుడు ఏం కావాలో కోరుకొమ్మని అడుగుతాడు. ఇది మహాన్నోతమైన గంగిరెద్దు, శివుడిని వెతుక్కుంటూ వచ్చింది, కాబట్టి నీ ఉదరంలో ఉన్న శివుడిని ఇచ్చేయమని కోరతారు. అది అడిగింది ఎవరో కాదు సాక్షాత్తూ ఆ మహా విష్ణువేనని తెలుసుకున్న గజాసురుడు తనకింక మరణం తథ్యమని గ్రహిస్తాడు. దీంతో శివుడితో 'నా ముఖం లోకమంతా ఆరాధించేట్టుగా.. తన చర్మాన్ని ధరించాలని కోరతాడు' దీనికి శివుడు అంగీకరిం చగా.. విష్ణువు సైగతో నంది తన కొమ్ములతో కడుపును చీల్చిచంపేస్తుంది. అప్పుడు బయటకు వచ్చిన శివుడు.. విష్ణువును స్తుతిస్తాడు. ఇలా దుష్టులకు అడిగిన దానాలు చేయకూడదని శివుడితో అంటాడు విష్ణువు.

**వినాయకుడి పుట్టుక...**

ఇక తన భర్త శివుడు కైలాసానికి వస్తున్న సంగతి తెలుసుకున్న పార్వతీదేవి ఎంతో సంతోషిస్తుంది. అభ్యంగన స్నానం ఆచరించడానికి నలుగు పిండితో ఓ బాలుడి బొమ్మను తయారు చేసి.. దానికి ప్రాణం పోసింది. ఆ బాలుడిని కాపలాగా ఉంచి స్నానానికి వెళ్లింది. ఆ సమయంలోనే శివుడు కైలాసానికి చేరుకున్నాడు. లోపలికి వెళ్లనీయ కుండా ఆ బాలుడు అడ్డుకున్నాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. కోపానికి గురైన శివుడు బాలుడి తలను ఖండించి లోనికి వెళ్లాడు. పార్వతీదేవి సర్వాలంకారాలు చేసుకుని శివుడి వద్దకు వచ్చింది. ఇద్దరూ మాట్లాడుకుంటుండగా వాకిల్లోతనను అడ్డుకున్న బాలుడిని సంహరించినట్లు శివుడు చెబుతాడు. ఆ వార్తతో పార్వతీ దుఃఖించ డం మొదలు పెట్టింది. పార్వతీ దేవిని ఓదార్చి తాను తెచ్చిన ఏనుగు ముఖాన్ని ఆ బాలుడికి పెట్టి ప్రాణం పోశాడు పరమ శివుడు. అప్పుడు ఆదిదంపతులు అతన్ని కుమారుడిగాస్వీ కరించి.. ఎలుకను వాహనంగా ఇచ్చారు.

అందువల్లే గజానానుడిగా విఘ్నేశ్వరుడు పేరుపొందాడు. తర్వాత పార్వతీపరమేశ్వరులకు కుమారస్వామి పుట్టాడు. కొద్దిరోజులు గడిచిన తర్వాత ఒకరోజు దేవతుల,మునులు తాము ఏ పని చేసినా.. విఘ్నాలు కలుగకుండా ఓ దేవుడిని కనికరించ మని కోరతారు. దానికి విఘ్వేశ్వరుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఈ సమస్యను పరిష్కరించడానికి శివుడు మీలో ఏవరైతే ముల్లోకాలలోని అన్నీ పుణ్యనదుల్లో స్నానం చేసి ముందుగా ఎవరు వస్తారో వారికే ఈ పదవి అని అన్నాడు. దానికి అంగీకరించిన కుమారస్వామి తన వాహనమైన నెమళిని తీసుకునే వెంటనే వెళ్లిపోతాడు. విఘ్నేశ్వరుడి చిన్నబుచ్చుకుని శివుడి తో ఇలా అంటాడు. నా బలబలాలు తెలుసుకుని కూడా మీరు ఇలాంటి షరతు ఎందుకు పెట్టారు అని అడుగుతాడు. తన మీద దయ తలచి ఏదైనా ఉపాయం చెప్పమని అడుగుతాడు. అందుకు శివు డు నారాయణ మంత్రం చెబుతాడు. దీన్ని ఒక్క సారి స్మరిస్తే మూడువందల కల్పలు పుణ్యనదుల్లో స్నానం చేసినట్లు అవుతుంది అంటాడు. ఆ మంత్రంజపిస్తూ.. తల్లిదండ్రుల చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేస్తాడు గణనాథుడు. కుమార స్వామికి మాత్రం ఏ నదిలో స్నానం చేయడానికి వెళ్తున్నా ... అప్పటికే గణనాథుడు స్నానం చేసి వస్తున్నట్లుగా కనిపిస్తాడు.అన్ని నదుల్లో స్నానం చేసి తిరిగి కైలాసం చేరుకునేసరికి తండ్రి పక్కనే గణేషుడు కనిపిస్తాడు. తన అహంకారాన్ని గ్రహించి.. ఆ అధిపత్యాన్ని తన అన్నకుఇవ్వమని కుమారస్వామి శివుడిని కోరాడు. ఆ విధంగాభాద్రపద చవితినాడు గజాననుడు విఘ్వేశ్వరు డైనాడు. ఆ రోజు భక్తులందరూ విఘ్నేశ్వరుడికి అనేక రకమైనపిండివంటలను అందిస్తారు. ము ఖ్యంగా కుడుములు,పాలు, నెయ్యి, టెంకాయ, అరటిపళ్లు, పానకం, వడపప్పు పెట్టారు. విఘ్నేశ్వ రుడు తినేంత తిని తన వాహనం కోసం తీసుకోని వెళ్లాడు. ఎప్పటిలాగా తల్లిదండ్రులను నమస్కరించడానికి వంగబోతే తన వల్ల కాలేదు. ఆ విధంగా విఘ్నేశ్వరుడు అవస్థ పడుతుంటే.. శివుడి శిర స్సుపై ఉన్న చంద్రుడు పకపకా నవ్వాడు. చంద్రుడి కన్నుపడి వినాయ కుడి పొట్ట పగిలి కుడుములన్ని దోర్లుకుంటూ బయటకు వస్తాయి. దీనికి పార్వతీ దేవి దుఃఖిస్తూ చంద్రుడిని ఈ విధంగా శాపించింది. నీ చూపు తగిలి నా కుమారుడి పొట్ట పగిలింది. అందుకే నిన్ను చూసినవారు నీలపనిందల పాలవుతారని పార్వతి శపించింది. చంద్రుడికి శాపవిమోచనం కల్పించమని బ్రహ్మ కోరగా ఏ రోజు తన కుమారుడిని చూసి చంద్రుడు నవ్వాడో ఆ ఒక్కరోజు చంద్రుడి ముఖం చూడరాదని శాపవిమోచనం కల్పించింది.

# ముస్సిపాలిటీలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల

## కల్పనకు పెద్దపీత - పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



యంనంపేట్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో చైర్మన్, కౌన్సిలర్లు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 06) : మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీత వేస్తున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ మొదటి వార్డు ఇస్మాయిల్ ఖాన్ గూడ పరిధి విహారీ హోమ్స్ కాలనీలో దాదాపు రూ.22లక్షల 50వేల మున్సిపాలిటీ సాధారణ నిధులతో స్థానిక కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం కొబ్బరికాయ కొటి శంకుస్థాపన చేశారు. అనంతరం 2వ వార్డు పరిధి యంనంపేట్ సాయితేజ కాలనీలో దాదాపు రూ.15లక్షల మున్సిపాలిటీ నిధులతో భూగర్భ డ్రైనేజి పనులకు స్థానిక కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మి కాశయ్య కురుమలతో కలసి శంకుస్థాపన చేశారు. అన్నోజిగూడ ఎన్‌టిపిసి చౌరస్తా నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ వరకు దాదాపు రూ.30లక్షల మున్సిపాలిటీ సాధారణ నిధులతో బిటి రోడ్డు పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ సాధారణ నిధులు దాదాపు రూ.67లక్షల 50వేలతో సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులు, బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషిచేసి అన్ని రంగాలలో అభివృద్ధి పరచి ఆదర్శంగా నిలపటమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వార్డులో కనీస సదుపాయాలు రోడ్డు, డ్రైనేజీ, తాగునీరు సదుపాయాలు కల్పించడానికి కౌన్సిల్ పెద్ద పీఠవేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా కౌన్సిల్ సభ్యులు పనిచేస్తున్నారని, ప్రజలు ఏ సమస్యలు ఉన్న కౌన్సిల్ దృష్టికి తీసుకురావాలని కోరారు. దశల వారిగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విహారి హోమ్స్ కాలనీలోని ప్రధాన రోడ్డు గుంతలమయమవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా చైర్మన్ కొండల్ రెడ్డి, కౌన్సిలర్ గొంగళ్ళ మహేషెలు స్పందించి రూ.22లక్షల 50వేలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్, ఏఈ మహిపాల్, శానిటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, నాయకులు గొంగళ్ళ బాలేష్ కురుమ, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, భైర ఐలయ్య, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, కె.ఎం.రెడ్డి, జీతేందర్ నాయక్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, బొక్క బుచ్చిరెడ్డి, నల్లవెల్లి మురళి ముదిరాజ్, అర్జున్ యాదవ్, అశోక్, తిలక్ నాయక్, ఉపెందర్, నర్సయ్య, శేఖర్ గౌడ్, రాజు, రాజా రమేష్, జగదీష్, శ్రీధర్ గౌడ్, మహిందర్ నాయక్, వేణు మాధవ్, సత్యనారాయణ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అన్నోజిగూడ బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో చైర్మన్, కౌన్సిలర్లు.



ఇస్మాయిల్ ఖాన్ గూడ సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో చైర్మన్, కౌన్సిలర్లు.

# దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

## ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్



విలేకరులతో మాట్లాడుతున్న ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 6): ఆదిలాబాద్ జిల్లా జైనూర్‌లో ఇటీవలే జరిగిన సంఘటనలో ముస్లింలపై దాడులు జరిగినా.. పోలీసులు చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ ఆరోపించారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. ఆదిలాబాద్ జిల్లా జైనూర్‌లో జరిగిన సంఘటనలో మస్జీద్‌లలో చొరబడి ముస్లింలపై దాడులకు పాల్పడినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెక్యూలర్ పార్టీ అని చెబుతున్న కాంగ్రెస్ పాలనలో తరచూ ఇలాంటి సంఘటనలతో ముస్లిం, మైనారిటీలు భయాందోళనకు గురవుతున్నారని వాపోయారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల న్నారు. సమావేశంలో పార్టీ నాయకులు సయ్యద్ ముస్తఫా, షేక్ ఆబీద్, ఎండీ.ము ర్తజా, షేక్ రుమాన్, ఎండీ.అజహర్, ఎండీ.సర్తాజ్ హుసేన్, ఎండీ.జాఫర్‌ఖాన్, ఎండీ.అర్షద్, ఎండీ.ఏజాజ్, రమేశ్‌నాయక్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రీ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 6): విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. ఉడిమేశ్వరం గ్రామంలో కుమ్మరి చంద్రశేఖర్‌కు చెందిన ఆవు రోజు మాదిరిగా శుక్రవారం మేత మేస్తుండగా గ్రామంలో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతోనే ఆవు మృతి చెందిందని బాధిత రైతు వాపోయాడు. మృతి చెందిన ఆవు విలువ దాదాపు రూ.70వేలు ఉంటుందని తెలిపాడు. ప్రభుత్వం తరపున తనకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

# ఆకలి తీర్చేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు

## ● నాగారంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి.

కీసర,మేజర్‌న్యూస్ః

పేదవారి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీ న్లు ఎంతో ఉపయోగపడుతాయని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాగారం పురపాలక సంఘ కార్యాలయం దగ్గర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను చైర్మన్ శ్రీ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కమిషనర్ జి.రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, ఇతర నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ వెంటనే అమలు చెయాలి



షాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06) : షాబాద్ మండల కేంద్రంలోని బీసీల ఐక్యవేదిక సమావేశం ముదిరాజ్ భవన్ లో జరిగింది ఈ సమావేశంలో వెంబడే రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేయాలని స్థానిక సంస్థల్లో 23 శాతం నుంచి 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు కేటాయించాలని బీసీల ఐక్యవేదిక తీర్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నర్సింలు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు లింగం ప్రధాన కార్యదర్శి మాసయ్య గౌడ సంఘం అధ్యక్షులు వెంకటేష్ రజక సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య బిజెపి మండల అధ్యక్షులు కిరణ్ కేసారం చెన్నయ్య ఎంపిటిసి చెన్నయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్ కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్ మల్లారెడ్డి గూడ సర్పంచ్ జంగయ్య కమ్మరి శీను మిద్దెం గూడ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు నారముని రవి గౌరీ శంకర్ హరి శంకర్ శేఖరయ్య సురేష్ చేవెళ్ల స్వామి మాజీ సర్పంచి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## యాచారంలో ఆర్మీ సైకిల్ ర్యాలీకి... స్వాగతం

**- భారతీయ సంస్కృతి కాపాడాలి - సమాజం పరిణామాలపై విద్యార్థులకు అవగాహన - ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష**



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 06): జమ్మూ కాశ్మీర్ సియాచిన్ నుండి దక్షిణ భారతదేశ ఇంద్ర పాయింట్ వరకు ఆర్మీ సైకిల్ ర్యాలీని మేజర్ రావత్, మేజర్ అభిజిత్ సింగ్, గోవిందరావు ఆధ్వర్యంలో ఈ యాత్రను వివిధ రాష్ట్రాలు సైక్లియాత్ర చేసుకుంటూ యాచారం ప్రాంతానికి రావడం జరిగింది. శుక్రవారం ఆర్మీ ర్యాలీకి సంఘీభావంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష, బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్, స్వాగతం పలికారు. ఆర్మీ ర్యాలీతో పాటు మండల బిజెపి నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా యాచారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పుడమి స్కూల్, జోబియన్ స్కూల్, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో స్థానిక యువత గురించి వారు మాట్లాడారు. దేశాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. భారతదేశ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడాలని కోరారు, దేశం, ధర్మం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై లు మధు కుమార్, సత్యనారాయణ, వారి సిబ్బంది మరియు ఓ బి సి రాష్ట్ర అధికార ప్రతినిధి గోగికర్ రమేష్, గొల్లపల్లి శ్రీధర్ గౌడ్ , సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు అందిచిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



షాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06) : చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ కాలే యాదయ్య గారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్గంటి మధుసూదన్ రెడ్డి గారితో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. షాబాద్ మండలంలో మొత్తం 34 లబ్ధిదారులకు గాను రూ 12,45,500 ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు ఖాజామియా పటేల్, జనార్ధన్ రెడ్డి,నర్సింలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి ,సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ అహమ్మద్ జానీ, శేఖర్, సత్యం, అనంతరెడ్డి, చేవెళ్ల స్వామి, ఎండి రఫీక్ ,రామ్ రెడ్డి ,సుధాకర్ గౌడ్ ,విగ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పన్నాల లక్ష్మిరెడ్డి కాలనీ స్వాగత ద్వారం ప్రారంభించిన పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 06): బాలాపూర్ 17వ డివిజన్లో పన్నాల లక్ష్మారెడ్డి కాలనీ స్వాగత ద్వారాన్ని కార్పొరేషన్ మేయర్ పారిజాతా రెడ్డి ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామం 17వ డివిజన్లో పి ఎల్ ఆర్ కాలనీ యొక్క స్వాగత ద్వారాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్ 16వ డివిజన్ మహేశ్వరి జైహింద్, 17వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, పన్నాల కృష్ణారెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, నరహరి గౌడ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి.... ప్రకృతి హితమే పండుగల పరమార్థం

**★ మట్టి వినాయకులను ప్రార్థించాలని లార్డ్స్ పాఠశాల ర్యాలీ**



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 06): పర్యావరణ హితన్ని కోరి మట్టి వినాయకుడిని పూజించాలని లార్డ్స్ పాఠశాల విద్యార్థులు కాలనీలో భారీ ర్యాలీ నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఉన్న లార్డ్స్ ఒలింపియాడ్, శివన్నారాయణ పురం లో ఉన్న లార్డ్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులుపర్యావరణ పరిరక్షణే కొరకై మట్టి వినాయకుడిని పూజించాలని కాలనీలలో భారీ ర్యాలీ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వినాయక చవితి ఉత్సవాలకు దేశవ్యాప్తంగా యావత్ ప్రజానీకం సమర్థమవుతున్న నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ లోని లార్డ్స్ విద్యాసంస్థల విద్యార్థులు పర్యావరణ హితాన్ని కోరి మట్టి వినాయకుని పూజించాలని కాలనీలో భారీ ర్యాలీ తో ప్రజలకు సూచన చేశామని అన్నరు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బైర్ల శ్రీనివాసరెడ్డి, భీమిడి సతీష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బీరప్ప మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు లార్డ్స్ విద్యాసంస్థల ముందు ఉంటాయని గతంలో చేసిన హరితహారం కార్యక్రమాన్ని గుర్తు చేశారు. పాఠశాల వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పిల్లలకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల జరిగే కాలుష్యం గురించి వివరించారు. అందరూ మట్టి విగ్రహాలను పూజించాలని వాటి ప్రాముఖ్యతను వివరించారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు కాలనీవాసులుకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. కాలనీవాసులు లార్డ్స్ యజమాన్యం చేసే ప్రతి కార్యక్రమం నిశ్చ నూతనంగా పర్యావరణ హితంగా అందరినీ కనువిప్పు కలిగేలా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, భానూరు శ్రీనివాసరెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 06) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల్లో ప్లాస్టిక్‌ను నిషేధించడం జరిగిందని మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాల్లో ప్లాస్టిక్ నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆయా మండపాల వద్ద ఏర్పాటుచేసే ఫ్లెక్సీలు ప్లాస్టిక్‌ను మాత్రమే వినియోగించుకోవాలని, క్లాత్ బ్యానర్లను వాడాలని తెలిపారు. ఈ మేరకు పర్యవేక్షణ నిర్వహించేందుకు జవాన్లు ఉంటారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్‌ను వాడితే వారికి జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా మండపాల వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమాల్లో రోడ్లపై చెత్తను విచ్చలవిడిగా వేయకూడదని సూచించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లేట్లను నిషేధించడం జరిగినందున ప్రజలు, భక్తులు సహకరించాలని కోరారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జీగా శ్రీవర్ధన్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్‌గా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా బీజేపీ సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టిందన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఇంచార్జ్‌లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నియామకాలను చేపట్టినట్లు తెలిపారు. గతంలో బీజేపీ పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా చిత్తశుద్ధితో పని చేయడం జరిగిందన్నారు. పార్టీ కార్యక్రమాలను సైతం విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పని చేయడంతో పాటు కిషన్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర వహించినట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి పార్టీ బలహీనంగా ఉన్న భద్రాది కొత్తగూడెం జిల్లాలో బీజేపీ సభ్యత్వ నమోదుకు జిల్లా ఇంచార్జ్‌గా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియమించినట్లు వివరించారు. బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మట్టి వినాయకులను పూజించాలి

**– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి – ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06) : ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వివేకానంద విద్యాసంస్థలు, సత్యశ్రీ ఫౌండేషన్ ఆద్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుల విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమంలో శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... గత పదిహేను సంవత్సరాలుగా వివేకానంద విద్యాసంస్థలు, సత్యశ్రీ ఫౌండేషన్ ఆద్వర్యంలో విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు రసాయనాలతో చేసిన వినాయక ప్రతిమలను కాకుండా మట్టి వినాయకులను మాత్రమే పూజించాలని ఆయన కోరారు. వినాయక నవరాత్రి ఉత్సవాలని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, విద్యాసంస్థల డైరెక్టర్ విజయ్‌కుమార్, సత్యనారాయణ, వంశీ, మల్చలం మురళి, కరుణాకర్‌రెడ్డి, కురుమయ్య, సాయికుమార్, రవినాయక్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను కాపాడుకోవాలి

**-మండల వ్యవసాయాధికారి ఎన్.శంకర్‌లాల్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 6)ః వర్షాలకు దెబ్బతిన్న పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్.శంకర్‌లాల్, ఉద్యానవన అధికారి డి.కీర్తి తెలిపారు. మండలంలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవయాధికారి, ఉద్యానవన అధికారి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పత్తి పంటలో వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పంట త్వరగా కోలుకోవడానికి 19ః19ః19 లేదా 13-0-45 పది గ్రాముల యూరియా లీటర్ నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని తెలిపారు. నేల ద్వారా వ్యాప్తి చెందే ఎండు తెంగుళ్లు నివారించేందుకు 3గ్రాముల కాఫర్-ఆక్సీ-క్లోరైడ్ లేదా అల్పర్నేరియా పిచికారి చేయాలన్నారు. కూరగాయల పంటలకు ఆకు పచ్చ, కాయకుళ్ళు, బూజుతెగుళ్ళ ఉదృత్తి అధికంగా ఉంటుందని, ముందుజాగ్రత్త చర్యగా లీటర్ నీటిలో 2.5 గ్రాముల సాఫ్ మందును రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. వ్యవసాయాధికారుల సలహాలు,సూచనలు పాటించి పంటలను కాపాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈవో రమేష్, రైతులు తదితరులు ఉన్నారు.



# ప్రారంభమైన గణనాథుని నవరాత్రి ఉత్సవాలు

- కిటకిటలాడిన మార్కెట్లు
- మట్టి వినాయక విగ్రహాల కొనుగోలుకు ఆసక్తి


కీసర వెంకటసాయి థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథులు.

కీసర,మేజర్‌న్యూస్ః
భాద్రపద శుద్ధ చవితిని పురస్కరించుకుని మండలంలో శనివారం నుండి గణనాథునికి నవరాత్రి పూజలు చేసేందుకు భక్తులు ఏర్పాట్లు చేసుకున్నారు. వినాయక మండపాలను రంగురంగు విద్యుత్ దీపాలతో అలంక రించారు. వీధులలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు యువకులు పోటీ పడుతున్నారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహా లను ప్రతిష్టించడానికి ఆసక్తి చూపారు. శుభ గడియలు సమీపించగానే గణనాథుని ప్రతిష్టించి పూజలు చేసేందుకు మండప నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా ప్రదేశాల్లో మట్టితో తయారుచేసిన భారీ విగ్రహాలు కనువిందు చేస్తున్నాయి. కీసర మండల కేంద్రంలోని శ్రీ వెంకటసాయి థియేటర్ వద్ద సుమన్ బన్ని ఏర్పాటు చేసిన గణనాథుల విక్రయాలకు యువత, చిన్నారులు పెద్ద ఎత్తున్న కొనుగోళ్లు చేస్తున్నారు.


కీసర సిఐ వెంకటయ్య.

**కిటకిటలాడిన మార్కెట్లు...**
గణనాథునికి 9 రోజులు పూజలు చేసేందుకు అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేసేందుకు భక్తులు మార్కెట్లో పలు దుకాణాల్లో సందడిగా కనిపించారు. పూజకు


గణనాథుల వద్ద కిటకిటలాడుతున్న భక్తులు.

అవసరమైన పూలు, పండ్లు, స్వీట్లు, ఆకులు తదితర వస్తువులను కొనుగోలు చేసేందుకు దుకాణాల్లో రద్దీగా కనిపించారు. మట్టి విగ్రహాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడంతో మట్టి విగ్రహాలకు డిమాండ్ పెరిగింది. శుక్రవారం సాయంత్రం నుండి విగ్రహాలను కొనుగోలు చేసి మండపాలకు తరలిస్తుండడంతో కీసర మండల కేంద్రం సందడిగా మారింది.

**నిఘా పెంచిన కీసర పోలీసులు...**
గణపతి నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపు కోవాలని సూచించారు. మండపాల వద్ద డిజె సౌండ్ అనుమతించడం లేదని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతుల ను ప్రతిష్టించాలని అన్నారు. సమస్యాత్మక గణేష్ మండపాల వద్ద పోలీసులు నిఘా పెంచుతున్నట్లు సిఐ వెంకటయ్య తెలియజేశారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

- విద్యార్థుల అభివృద్ధి – భవిష్యత్తు సాధనలో గురువుల పాత్ర కీలకం
- ఎంపీడీవో రాములు, ఎంఈఓ చంద్రప్ప


ఉపాధ్యాయులను సన్మానించిన దృశం

బంట్వారం, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః బంటారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో రాములు అధ్యక్షతన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సన్మాన కార్యక్రమం మండల విద్యాధికారి చంద్రప్ప నేతృత్వం లో నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడ్డారు ఈ సందర్భంగా ఎంపీడీవో రాములు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఎన్నో ఒడిదుడుకుల మధ్య విద్యార్థులకు మానసిక నైతిక శారీరక ఆధ్యాత్మిక విద్యలను అందిస్తూ ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దే వారు ఉపాధ్యాయులని కొనియాడారు. ఎంఈఓ చంద్రప్ప మాట్లాడు తూ పోటీ ప్రపంచంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయు లు మరింత బాధ్యతతో విద్యానందించేలా కృషి చేయాలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీతలకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంపీ ఓ నాగరాజ్,ఎంఈఓ చంద్రప్ప, నోడ ల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటేశం, ఉపాధ్యాయులు, కొండయ్య, సరళ, సన్మాన గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

# టీపీఎస్‌పై చర్యలు తీసుకోవాలి

**కమిషనర్‌కు మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్‌రావు ఫిర్యాదు**



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 06): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు, లేఅవుట్ లపై, అందుకు సహక రించిన టీపీఎస్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సాబేర్‌అలీని ఘట్‌కేసర్ మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్‌రావు కోరారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలోని ఛాంబర్‌లో ఆయనను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం, అక్రమ లేఅవుట్‌లకు ఎన్‌వోసీలు జారీ చేసి టీపీఎస్ అవినీతికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పడమటి సాయిగూడలో పూజ వెంచర్స్ పేరుతో ఎఫ్‌టిఎల్‌లో ఏర్పాటు చేసిన లేవుట్‌కు సంబంధించిన 40 ఫీట్ల రోడ్డు వ్యవహారంలో టీపీఎస్ వెంచర్ నిర్వాహకులతో కుమ్మక్కైయ్యారని తెలిపారు. శివకృష్ణ కన్‌స్ట్రక్షన్స్ నిర్వాహకులు దాదాపు 110 భవనాలను అనుమతులకు విరుద్ధంగా నిర్మించారని, అయినప్పటికి ఎన్‌వోసీ జారీ చేశారని, కొండాపూర్ లేక్‌వ్యూలో మన్‌సాని కన్‌స్ట్రక్షన్స్ సంస్థ అనుమతికి విరుద్ధంగా గృహ నిర్మాణాలను చేపడుతున్నారని, ఘట్‌కేసర్‌లో బ్రూక్‌బాండ్ వ్యాలీ వెంచర్‌కు ఫైనల్ లేఅవుట్ కాకుండానే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని, సదరు వెంచర్ గే టెడ్ కమ్యూనిటీ కానప్పటికి గేట్లు పెట్టి ఎవరిని రానివ్వడం లేదని, ఇతర అనేక అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని, దీనికి టీపీఎస్ ఉదాసీనత వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. సదరు అక్రమ నిర్మాణాలు, వెంచర్‌లపై, టీపీఎస్ అధికారిణిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

- బివిజి ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః మండలం పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన మృతుని కుటుంబానికి బివిజి పౌండేషన్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ ఆర్థిక చేయూతనందించారు. మండలంలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన శివ కుమార్ 10 సంవత్సరాలు గ్రామపంచాయతీ దగ్గర సెప్టిక్ ట్యాంకులో పడి మృతి చెందిన ఘటన విషాదకారం ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ.5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులు అధైర్యం చెందకండి అని కుటుంభానికి భరోసా అందజేశారు. అంత్యక్రియలకు సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాలాల సొసైటీ వైస్ చైర్మన్ వడ్డే రాములు,అంజి తదితరులు పాల్గొన్నారు. యాలాల్ ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. యాలాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డౌలాపూర్ గ్రామానికి చెందిన వడ్డే వెంకటయ్య కుమారుడు శివకుమార్ గ్రామపంచాయతీ ముందు ఉన్న నీటి సంపులో పడి సంపు నుంచి బయటకు తీసుకొని తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# నిమర్జనంకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయండి

**రాంపల్లి చెరువును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి**


రాంపల్లి చెరువును పరిశీలిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి.

కీసర,మేజర్‌న్యూస్ఃతొమ్మిది రోజుల పాటు హిందు సాంప్రదాయంలో భాగంగా జరుపుకునే గణనాధుడి నిమర్జనంలో ఎలాంటి ఇబ్బందుకు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి చెరువును వినాయకుల నిమజ్జనం పనులను కమీషనర్ రాజేంద్ర కుమార్‌తో కలిసి పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, 2వ వార్డ్ కౌన్సిలర్ నాగేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అశోక్ గౌడ్, ఇతర నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాండూరు పిఆర్టియు నూతన కార్యవర్గ ఎన్నిక

- పిఆర్‌టియు అధ్యక్షులుగా జొన్నల వినోద్
- ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం రెడ్డి


జొన్నల వినోద్ కుమార్


పురుషోత్తం రెడ్డి

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః తాండూరు మండల పిఆర్టియు నూతన కార్యవర్గని శుక్రవారం తాండూరు పట్టణంలోని తులసి గార్డెన్‌లో నిర్వహించారు. తాండూర్ మండల టిఆర్టియు అధ్యక్షులు జొన్నల వినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగిందని జిల్లా కార్యవర్గం పేర్కొన్నారు. ఆధ్వర్యంలో తాండూరు మండల పీఆర్టీయూ కార్యవర్గం సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన పిఆర్టియు మండల నాయకులువినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు మండలంలో పిఆర్టియు యూనియన్ ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వారికి రావలసిన హక్కులపై పోరాడుతామని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

- దారూర్ సిఐ భీమ్ కుమార్


పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న దారూర్ సిఐ భీమ్ కుమార్ , ఎస్సై స్రవంతి

కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దారూర్ సీఐ భీమ్ కుమార్ అన్నారు. శుక్రవారం కోటపల్లి మండలం డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో వినాయక ఉత్సవాల సందర్భంగా ఎస్సై స్రవంతి ఆధ్వర్యంలో ఆయన హిందూ, ముస్లిం మత పెద్దలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు మీరందరూ పోలీసు వారికి సహకరించాలని తెలిపారు. మండపాల వద్ద ఒకరిద్దరు కచ్చితంగా ఉండాలని, మండపాల వద్ద ఏర్పాటు చేసే విద్యుత్ వైర్లు తేలి ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు పర్మిషన్ లేదని, ఎవరైతే మండపాలను ఏర్పాటు చేస్తారో వారు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నిమర్జనం చేయడంలో ఎక్కువ రాత్రి కాకుండా త్వరగా తీసి తొందరగా ముగించేటట్లు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

